


# ఈనాడు




కరీంనగర్ 27-2-2024 మంగళవారం సిటీ సంపుటి 50. సంచిక 198
THE LARGEST CIRCULATED TELUGU DAILY
రూ. 6-50. పేజీలు 14 www.eenadu.net
Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru



## రాష్ట్రం నుంచి రాహుల్ పోటీ!

### ఖమ్మం లేదా భువనగిరి స్థానంలో..

ఈనాడు, హైదరాబాద్: కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పోటీ చేయనున్నట్లు తెలిసింది. ఈ మేరకు నిర్ణయం జరిగినట్లు కాంగ్రెస్ ఉన్నతస్థాయి వర్గాలు తెలిపాయి. రాష్ట్రం నుంచి అత్యధిక ఎంపీ స్థానాలను గెలుచుకోవాలన్న పట్టుదలతో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. అభ్యర్థుల ఎంపికపై కసరత్తును ముమ్మరం చేసింది. ఇప్పటికే మెజార్టీ స్థానాలకు అభ్యర్థుల విషయంలో ఓ నిర్ణయానికి వచ్చింది. రాహుల్‌గాంధీ తెలంగాణ నుంచి పోటీ చేస్తే.. ఇక్కడ పార్టీ మరింత ప్రభావం చూపుతుందని కాంగ్రెస్ వర్గాలు ఆశాజనకంగా ఉన్నాయి.

**ఖర్గేతో రేవంత్ చర్చలు**

తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రాష్ట్రం నుంచి పోటీ చేయాలని పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొన్నాళ్ల క్రితం ఆమెను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య కారణాల రీత్యా ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయదలచుకోలేదని, నియోజకవర్గానికి న్యాయం చేయలేనని ఆమె పేర్కొన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యురాలిగా నిలవాలని సూచించినా.. సోనియాగాంధీ రాజస్థాన్ నుంచి ఎగువసభకు వెళ్లారు.

...మిగతా 2లో

## గ్రూప్-I ప్రిలిమ్స్ పరీక్ష జూన్ 9న

- టీఎస్‌పీఎస్సీ వెల్లడి 3లో

## 8 మంది ఏపీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు

- వైకాపా, తెదేపాల నుంచి చెరో నలుగురు
- పార్టీ ఫిరాయింపుల ఫిర్యాదులపై ఆ రాష్ట్ర స్పీకర్ తమ్మినేని నిర్ణయం 2లో

## మరో రెండు గ్యారంటీల అమలుకు నేడు శ్రీకారం

- 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ.500కే గ్యాస్ సిలిండర్
- చేవెళ్ల సభలో ప్రారంభించనున్న సీఎం 3లో

## మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ స్థానానికి మార్చి 28న ఉప ఎన్నిక

9లో

# ఎల్‌ఆర్‌ఎస్

## దరఖాస్తులు పరిష్కరించాలని సీఎం ఆదేశం

- మార్చి 31లోగా లేఅవుట్ల క్రమబద్ధీకరణకు నిర్ణయం
- రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన అర్జీలు 25.44 లక్షలు

ఈనాడు, హైదరాబాద్: ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారుల ఎదురుచూపులు ఎట్టకేలకు ఫలించనున్నాయి. ఈ దరఖాస్తుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే నెల 31వ తేదీలోగా లేఅవుట్లను క్రమబద్ధీకరించాలని నిర్ణయించింది. అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం(ఎల్‌ఆర్‌ఎస్) కింద స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం అధికారులను ఆదేశించారు. దీంతో



మూడున్నరేళ్లుగా పెండింగులో ఉన్న దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో కదలిక రానుంది.

**2020 ఆగస్టు 31న ఉత్తర్వులు..**

అనుమతిలేని లేఅవుట్లలో కొనుగోలు చేసిన ప్లాట్ల క్రమబద్ధీకరణకు గత ప్రభుత్వం అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ రూల్స్-2020 పేరిట 2020 ఆగస్టు 31వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది.

...మిగతా 2లో

### సర్కారుకు రూ.8 వేల కోట్లకు పైగా ఆదాయం!

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిష్కారం ద్వారా వివిధ రూపాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి సుమారు రూ.6 వేల కోట్లకు పైగా ఆదాయం లభిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. హెచ్ఎండీఏ, మున్సిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలకు రూ.4 వేల కోట్లు, పంచాయతీలకు రూ.2 వేల కోట్లకు పైగా ఆదాయం వస్తుందని భావిస్తున్నారు. లేఅవుట్ల క్రమబద్ధీకరణతో ప్లాట్ల క్రయవిక్రయాలు ముమ్మరంగా సాగుతాయని.. తద్వారా మరో రూ.2 వేల కోట్లకు పైగా ఆదాయం వస్తుందని చెబుతున్నారు.






యూనియన్ బ్యాంకుతో సింగరేణి సంస్థ చేసుకున్న ఒప్పంద పత్రాన్ని చూపుతున్న సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క. చిత్రంలో సింగరేణి సీఎండీ బలరాం, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, శ్రీధర్‌బాబు, యూనియన్ బ్యాంకు సీజీఎం కె.భాస్కర్‌రావు

## మ్యానిఫెస్టోల అమలుపై చర్చకు సిద్ధమా?

- భారాస, భాజపాలకు సీఎం రేవంత్ సవాల్
- తెలంగాణను కేసీఆర్ దివాలా తీయించారని వ్యాఖ్య
- సింగరేణి ఉద్యోగులకు రూ.కోటి ప్రమాద బీమా పథకం ప్రారంభం

ఈనాడు, హైదరాబాద్: "భారాస, భాజపాలు 2014, 2018 ఎన్నికల్లో విడుదల చేసిన మ్యానిఫెస్టోలు, ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన మ్యానిఫెస్టో అమలుపై ప్రత్యేకంగా శాసనసభ సమావేశాలు పెట్టి చర్చించడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దీనికి భారాస, భాజపాలు సిద్ధమా" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. భారాస, భాజపాలు కాంగ్రెస్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నాయని ఆయన మండిపడ్డారు.

...మిగతా 2లో



అమృత్ భారత్ రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ. బేగంపేట రైల్వేస్టేషన్ వద్ద వేదికపై ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, గవర్నర్ తమిళిసై, ఎంపీ లక్ష్మణ్

## యువత స్వప్నాలతోనే వికసిత భారత్

- పన్ను ఆదాయంలో ప్రతి పైసా అభివృద్ధికే
- 554 అమృత్‌భారత్ స్టేషన్ల శంకుస్థాపనలో ప్రధాని మోదీ
- తెలంగాణలో 15 రైల్వేస్టేషన్ల అభివృద్ధి

దిల్లీ: యువత కలలను సాకారం చేయడమే తన సంకల్పమని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. అభివృద్ధి చెందిన (వికసిత) భారతదేశం ఎలా ఉండాలనేది నిర్ణయించేందుకు ఎక్కువ హక్కు వారికే ఉంటుందన్నారు. 27 రాష్ట్రాల్లోని 300 జిల్లాల్లో 554 రైల్వేస్టేషన్లను 'అమృత్‌భారత్ స్టేషన్లు'గా మార్చేలా రూ.41,000 కోట్ల వ్యయంతో చేపట్టే పనులకు ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం శంకుస్థాపన చేశారు. ఇందులో తెలంగాణలో 15 రైల్వే స్టేషన్లున్నాయి. దేశంలోని పలు రైల్వేస్టేషన్లలో సుమారు 1,500 వంతెనల (ఆర్వోబీ, ఆర్‌యూబీల)ను కూడా ప్రధాని ప్రారంభించారు.

...మిగతా 2లో

## ఇదీ సంగతి!




ఈ ట్రైన్‌లో లోకోపైలట్లు ఉంటారా?

## భాష, ప్రాంతీయ భేదం లేకుండా అందరికీ మోదీ గ్యారంటీలు

- విజయ సంకల్ప యాత్రలో గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్
- కనుమరుగయ్యే పార్టీ భారాస: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: దేశంలో మారుమూల ప్రాంతాలకూ ప్రధాని మోదీ 24 గంటలు కరెంటు, నీళ్లు ఇచ్చారని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రభాయ్ పటేల్ అన్నారు. మోదీ గ్యారంటీలు భాష, ప్రాంతీయ భేదం లేకుండా అందరికీ అందాయని పేర్కొన్నారు. ఆయన అభివృద్ధిలో కొత్త ఒరవడి తెచ్చారని చెప్పారు. భాజపా చేపట్టిన విజయ సంకల్ప యాత్ర సోమవారం రాజధానిలోని ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల్లో సాగింది. ఖైరతాబాద్ గ్రంథాలయ కూడలి వద్ద బహిరంగ సభలో భూపేంద్రభాయ్ పటేల్ ప్రసంగించారు.

...మిగతా 2లో



సంకల్ప యాత్ర సభలో మాట్లాడుతున్న గుజరాత్ సీఎం భూపేంద్రభాయ్ పటేల్. చిత్రంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి




(c) eenadu

# ఎల్‌ఆర్‌ఎస్

(మొదటి పేజీ తరువాయి)

దరఖాస్తు చేసుకునేందుకు అదే ఏడాది సెప్టెంబరు 15వ తేదీని తుది గడువుగా నిర్ణయించింది. ప్లాట్లు కొనుగోలు చేసినవారు దరఖాస్తుతోపాటు రూ.వెయ్యి, లేఅవుట్ వేసిన డెవలపర్ దరఖాస్తు చేసిన పక్షంలో రూ.10 వేలు ఫీజుగా చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా 25.44 లక్షల దరఖాస్తులు అందాయి. మున్సిపల్ కార్పొరేషన్లలో 4.13 లక్షలు, మున్సిపాలిటీల్లో 10.55 లక్షలు, పంచాయతీల్లో 10.76 లక్షల అర్జీలు వచ్చాయి. అధికారులు పరిష్కార ప్రక్రియ చేపట్టేలోగా హైకోర్టు స్టే ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, న్యాయస్థానం తుది తీర్పునకు కట్టుబడి ఉంటామని అఫిడవిట్ ఇచ్చిన దరఖాస్తులను పరిష్కరించవచ్చని కూడా న్యాయస్థానం స్పష్టం చేసింది. సుమారు 4 వేల మంది దరఖాస్తుదారులు స్వచ్ఛందంగా ముందుకు రావటంతో వారికి అధికారులు అనుమతులు జారీచేశారు. అఫిడవిట్ ఇచ్చిన దరఖాస్తుదారుల్లో సుమారు 20 శాతం మందికి ఇళ్ల నిర్మాణానికి అధికారులు అనుమతులు జారీ చేశారు.

ప్రభుత్వ స్థలాల్లోని లేఅవుట్లతోపాటు దేవాదాయ శాఖ, వక్ఫ్, చెరువు గర్భం, కోర్టు కేసుల్లో ఉన్న భూముల్లో వేసిన లేఅవుట్లను క్రమబద్ధీకరించకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. క్షేత్రస్థాయి పరిశీలన తరవాత సుమారు 20 శాతం దరఖాస్తులు అర్హమైనవి కావని అధికారులు గుర్తించారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను పరిష్కరించాల్సిందిగా తాజాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం స్వయంగా ఆదేశించడంతో విధివిధానాల రూపకల్పనకు అధికారులు కసరత్తు చేయనున్నారు.

# దేశాభివృద్ధిలో రైల్వే ప్రాజెక్టులు కీలకం

**• గవర్నర్ తమిళిసై**

ఈనాడు డిజిటల్, హైదరాబాద్, బేగంపేట, న్యూస్‌టుడే: రైల్వే ప్రాజెక్టులు, వంతెనల నిర్మాణంతో అవి దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తాయని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పేర్కొన్నారు. అమృత్‌భారత్ రైల్వేస్టేషన్ల శంకుస్థాపన సందర్భంగా హైదరాబాద్ బేగంపేట రైల్వేస్టేషన్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, డీఆర్ఎం భరతేశ్‌కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. ‘‘మౌలిక వసతుల కల్పనపై ప్రధాని మోదీ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. అమృత్‌భారత్ పథకం ద్వారా విమానాశ్రయాలను తలపించేలా రైల్వేస్టేషన్లు తయారవుతాయి. వందేభారత్ రైళ్లలో వెళ్తే విమానంలో ప్రయాణిస్తున్న అనుభూతి కలుగుతుంది. ‘వన్ ప్రొడక్ట్.. వన్ రైల్వేస్టేషన్’ పేరుతో ప్రతి జిల్లాలో ప్రసిద్ధి చెందిన వస్తువులను ఆయా జిల్లాల్లోని రైల్వేస్టేషన్లలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం సంతోషకరం. సంప్రదాయ వ్యవస్థలకు మోదీ అధిక ప్రాధాన్యమిస్తున్నారు. అనేక పథకాలను అమలుచేసి తపాలాశాఖను ప్రజలకు మరింత చేరువ చేశారు. అమృత్‌భారత్‌లో భాగంగా రాష్ట్రంలోని 15 స్టేషన్ల అభివృద్ధికి సుమారు రూ.230 కోట్లు కేటాయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకెళ్తూ మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టులు తీసుకొచ్చేందుకు కృషి చేయాలి’’ అని పేర్కొన్నారు.

◆ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్ర ఏర్పాటు సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాజీపేట రైల్వే గూడ్స్ ఫ్యాక్టరీని త్వరితగతిన ఏర్పాటు చేయాలని కోరారు. తక్కువ ధరతో ఎక్కువ మంది ప్రయాణించేందుకు, సరకు రవాణాకు ఉపయోగపడే రైల్వేశాఖను అభివృద్ధి చేసుకోవడం చాలా అవసరమన్నారు. కొత్త రైల్వేలైన్ల ఏర్పాటు, స్టేషన్ల సుందరీకరణకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. హైదరాబాద్ నగర నడిబొడ్డున ఉన్న పురాతనమైన బేగంపేట రైల్వేస్టేషన్ అభివృద్ధికి నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు.

◆ రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. ప్రయాణికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో అత్యాధునిక సాంకేతికతతో రైల్వేస్టేషన్లను కేంద్రం అభివృద్ధి చేస్తోందన్నారు. తెలంగాణలో రైల్వే అభివృద్ధి పనుల కోసం బడ్జెట్‌లో రూ.4,400 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సైతం ఇంత పెద్దమొత్తంలో నిధులు కేటాయించిన దాఖలాలు లేవన్నారు. రూ.750 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను అధునాతనంగా మారుస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



బేగంపేట రైల్వేస్టేషన్ పునరభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న గవర్నర్ తమిళిసై. చిత్రంలో రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

# యువత స్వప్నాలతోనే వికసిత భారత్

(మొదటి పేజీ తరువాయి)

దేశవ్యాప్తంగా దాదాపు 2,000 చోట్ల జరిగిన కార్యక్రమాల్లో హాజరైనవారిని ఉద్దేశించి దిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రసంగించారు. దేశ యువత స్వప్నాలతోనే వికసిత భారత్ రూపొందుతుందన్నారు. తమ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చేది జూన్‌లో అని.. అభివృద్ధి పనుల పరంగా తాము చూపిస్తున్న వేగం, విస్తృతి ప్రతిఒక్కరినీ ఆశ్చర్యచకితుల్ని చేస్తోందని మోదీ పేర్కొన్నారు. గుజరాత్, జమ్మూలలో రెండ్రోజుల్లో జరిగిన కార్యక్రమాల్లో 12 ఐఐటీలు-ఐఐఎంలు, 5 ఎయిమ్స్ వైద్య సంస్థలను జాతికి అంకితం చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. భారతీయ రైల్వే కూడా తన రూపాన్ని సమూలంగా మార్చుకుంటోందని, ప్రస్తుత విద్యార్థులకు, 35 ఏళ్లలోపు యువతకు ఈ మార్పులు బాగా లబ్ధి చేకూర్చనున్నాయని చెప్పారు. యువత కలలు, వారి కఠోర శ్రమ, తన సంకల్పం కలిసి వికసిత భారత్‌ను ఖాయంగా సాధ్యం చేస్తాయన్నారు. ‘‘పన్ను చెల్లింపుదారుల నుంచి వస్తున్న ప్రతి పైసాను అభివృద్ధికి, ప్రయాణికుల సదుపాయాలకు వెచ్చిస్తున్నాం. ప్రతి రైల్వే టికెట్‌పైనా 50% రాయితీని ప్రభుత్వం భరిస్తోంది. మౌలిక సదుపాయాలపై ఖర్చుచేసే ప్రతి పైసా వల్ల కొత్త ఆదాయ వనరులు, ఉపాధి లభిస్తాయి. నూతన రైలు మార్గాల వల్ల కూలీల నుంచి ఇంజినీర్ల వరకు అనేకమందికి ఉపాధి దొరికింది. పెద్దపెద్ద కలలు కని, వాటి సాకారానికి అవిశ్రాంతంగా పనిచేస్తున్నాం. వందేభారత్ రైళ్లు, విద్యుదీకరణ దీనికి ఉదాహరణ. విద్య, వైద్య రంగాల్లోనూ అనూహ్య అభివృద్ధి కనిపిస్తోంది. ప్రజాధనం దోపిడీ కాకుండా అడ్డుకట్ట వేసి ప్రతిపైసాను రైల్వేసేవల విస్తరణకు వాడుతున్నాం’’ అని మోదీ చెప్పారు.

## ఉద్యోగ అవకాశాలు


తెలంగాణ ప్రభుత్వం
పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ

Advt.No.01/AH.I/A2/2024, ప్రకటన తేది: 26-02-2024

హైదరాబాద్, రాజేంద్రనగర్, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయంలో వైస్-చాన్సలర్ ఉద్యోగానికి తెలంగాణ ప్రభుత్వం దరఖాస్తులు కోరుతోంది. అర్హతా ప్రమాణాలు, దరఖాస్తు నమూనా మరియు ఇతర వివరాల కొరకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ (www.tsvu.edu.in లేదా www.tsvu.nic.in) దర్శించండి. నిర్దిష్ట నమూనాలో బయోడేటాతో దరఖాస్తు మరియు ఇతర వివరాలతోపాటు డాక్యుమెంటరీ రుజువును రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా దిగువ తెలిపిన చిరునామాకు 15.03.2024 సా.5.00 గం.కు లేదా ఆలోగా చేరునట్లు పంపవలెను. ది స్పెషల్ చీఫ్ సెక్రటరీ టు గవర్నమెంట్, యానిమల్ హస్బెండ్రీ, డెయిరీ డెవలప్‌మెంట్ అండ్ ఫిషరీస్ డిపార్ట్‌మెంట్, రూమ్ నెం.33, II అంతస్తు, డా.బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్, హైదరాబాద్-500022. ఫోన్ + 91-40-23452443.

తేది: 26.02.2024
ప్రదేశం: హైదరాబాద్
ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ
పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ
DIPR RO.No. 2819-DP/CL/ADVT/1/2023-24, తే. 26.02.2024.



The Pride of Telangana & Maharashtra
The Premier for IIT & NEET
We are HIRING
ALPHORES JUNIOR COLLEGES RECRUITMENT DRIVE
The Leading Group of Junior Colleges in Telangana making IITians & Medicos invite the Inspirational & Dexterous for the following prestigious posts.

IIT
• Maths
• Physics
• Chemistry
Should possess at least 5 Yrs. Experience

NEET
• Botany
• Zoology
• Physics
• Chemistry
Should have minimum 5 Yrs. Experience

Other Posts
• Principal
• Vice-Principal
• Wardens
• Brand Promoters
• DTP Operators (Good in Maths Typing)
• Graphic Designers
• Programmers
• Faculty for English & Sanskrit

The Interested can ✉ their resumes to alphores.etechno@gmail.com
📞 9133537444 & 9160294441

Interviews schedule in the Respective Campus
Karimnagar : 03.03.2024 | Hyderabad : 08.03.2024
Hanamkonda : 10.03.2024 | Nizamabad : 17.03.2024



WANTED TEACHERS

A renowned brand for IIT Foundation that has created All India IIT-JEE & NEET toppers is looking for a team with commitment and passion for educational excellence to work at Viswabharati, Gudivada or Viswabharati WISEWOODS (CBSE), Vanapamula (7 km from Gudivada).

| POST | SALARY |
|---|---|
| Vice Principal – P.G, B.Ed with 5 years Teaching experience. | ₹50,000 to ₹ 75,000 + Perks |
| Expertised faculty for IIT Foundation | ₹80000 to ₹1,50,000 + Perks |
| Experienced High School Teachers Mathematics, Physics, Chemistry, Biology, English & Social Studies. | ₹35,000 to ₹50,000 |
| Telugu & Hindi Pandits | ₹30,000 to ₹40,000 |
| M.Sc & B.Tech freshers as trainee teachers. Basic subject skill in Mathematics, Physics or Chemistry required. | Training period ₹ 20,000 to ₹30,000 |
| Primary & Kindergarten trained teachers with good communication skills | ₹18,000 to ₹25,000 |
| Computer Faculty | |
| Class Incharges Qlf: PG/ Degree | ₹15,000 to ₹25,000 +Perks |
| P.E.T'S | ₹15,000 to ₹20,000 +Perks |
| Computers Operators (D.T.P/ M.S.Office, Typing in Telugu & English) | ₹12,000 to ₹18,000 +Perks |
| Public Relations Officers (P.R.O) Qlf : PG | ₹20,000 to ₹25,000+Perks |

Walk in for an Interview with original Certificates on 2nd , 3rd , 9th & 10th March 2024,
Interviews for PRO's on 4th March 2024,
between 9.00 a.m. to 4.00 p.m. at our campus.
or may also forward your resume to email address.

VISWABHARATI 55
ENGLISH MEDIUM HIGH SCHOOL
IIT/ MEDICAL FOUNDATION
Gudivada, Krishna Dist., A.P
Ph: +91 63099 87777, email: viswabharati@yahoo.com
Viswabharathi
WISEWOODS SCHOOL
Ph: +91 9347986008, email: principal@wisewoods.org


# భాష, ప్రాంతీయ భేదం లేకుండా అందరికీ మోదీ గ్యారంటీలు

(మొదటి పేజీ తరువాయి)

మోదీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారన్నారు. అయోధ్యలో రామాలయం నిర్మించారని, ఉగ్రవాదులు దేశం వైపు కన్నెత్తి చూడాలంటే భయపడే పరిస్థితి ఉందని తెలిపారు. తెలంగాణ ప్రజలకు భాజపా అంటే నమ్మకం ఉందని, మరోసారి మోదీ నేతృత్వ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. అన్ని లోక్‌సభ స్థానాల్లో భాజపాని గెలిపించాలన్నారు.

### ప్రజాధనం దుర్వినియోగం కాలేదు..

కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. పదేళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.12 లక్షల కోట్ల అవినీతికి పాల్పడిందని, దాంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు తిహాడ్ జైలుకు వెళ్లారన్నారు. మోదీ అవినీతి మచ్చ లేకుండా పనిచేశారని, ఒక్క రూపాయి ప్రజాధనం దుర్వినియోగం కాలేదని చెప్పారు. 2019లో 302 ఎంపీ సీట్లు భాజపాకి వచ్చాయని, ఈసారి 370 సీట్లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భారాస రానున్న రోజుల్లో కనుమరుగయ్యే పార్టీ అని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీల గారడీతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. తెలంగాణ కోసం రూ.9 లక్షల కోట్లు మోదీ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. 17 లోక్‌సభ స్థానాల్లో భాజపాను గెలిపించాలని కోరారు. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా.కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. మోదీని మూడోసారి ప్రధానిగా చేసేందుకే వికసిత భారత్ సంకల్ప యాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా.గౌతం రావు, పార్టీ నేత ప్రేమ్‌సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యానిఫెస్టోల అమలుపై చర్చకు సిద్ధమా?

(మొదటి పేజీ తరువాయి)

సింగరేణి ఉద్యోగులకు రూ.కోటి ప్రమాద బీమా పథకాన్ని సోమవారం సచివాలయంలో సీఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడారు. ‘‘మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ చేతిలో పెడితే దివాలా తీయించారు. ఉమ్మడి రాష్ట్ర పాలకులు 60 ఏళ్లలో చేసిన అప్పుల కిస్తీల కింద తెలంగాణ ఏర్పడిన తొలి ఏడాది(2014-15)లో రూ.6 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది. కేసీఆర్ హయాంలో చేసిన రూ.6 లక్షల కోట్ల అప్పులతో ఇప్పుడు ఏడాదికి రూ.70 వేల కోట్లు చెల్లించాల్సి వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం ఏడాదికి రూ.లక్షా 30 వేల కోట్లుంటే అందులో పాత బాకీలకు కిస్తీలకు కట్టడానికే రూ.70 వేల కోట్లు పోతోంది. రాష్ట్రం ఇంత ఆర్థిక సంక్షోభంలో ఉన్నా ప్రతి నెలా మొదటి తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం. శక్తినంతా కూడదీసుకుని ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతున్నాం.

### ఆరు గ్యారంటీలపై అపోహలు వద్దు..

ఆరు గ్యారంటీల అమలుపై అపోహలు వద్దు. రైతుబంధు పథకం కింద హైవేలు, సాగు చేయని భూములకు రూ.22 వేల కోట్లు చెల్లించినట్లు మీడియాలోనే వచ్చింది.

పేదలకే సంక్షేమ పథకాలు అందించేందుకే రేషన్ కార్డును ప్రాతిపదికగా తీసుకుంటున్నాం. లేకపోతే జూబ్లీహిల్స్‌లో ఉండే ధనవంతులకు కూడా పథకాలు అందుతాయి. ఆరు గ్యారంటీ హామీల అమలు నిరంతర ప్రక్రియ. అర్హుల్లో ఎవరికైనా లబ్ధి కలగకపోతే పథకాలకు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకోసం అర్హుల నమోదు కేంద్రాలు(హెల్ప్‌లైన్లు) ఏర్పాటు చేస్తాం. మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయాల్లో దరఖాస్తులు ఇవ్వవచ్చు. మార్చి 31లోగా రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు పూర్తిగా జమ చేస్తాం. ఆర్థిక నియంత్రణ పాటిస్తూ అన్ని వర్గాలను సంతృప్తిపరిచేలా బడ్జెట్ నిధులు ఖర్చు చేస్తున్న మా ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత ఆరోపణలు చేస్తున్నారు. వాటిని వారి పార్టీల వాళ్లు కూడా ఆమోదించడం లేదు. ప్రజలకు మేం ఇచ్చిన మాట ప్రకారం హామీలను నెరవేర్చే దిశగా ముందుకు వెళుతున్నాం. నియామకాల్లో చిక్కుముడులు విప్పుతూ గత 60 రోజుల్లో 25 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. మార్చి 2న మరో 6వేల పైచిలుకు భర్తీ చేయబోతున్నాం. గ్రామీణ అభ్యర్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి వీలుగా ప్రతి నియోజకవర్గంలో అంబేడ్కర్ స్టడీ కేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నాం. హైదరాబాద్ నుంచి ప్రొఫెసర్లు చెప్పే పాఠాలను ఆన్‌లైన్‌లో వినేందుకు ఈ కేంద్రాల్లో ఏర్పాట్లు చేస్తాం. భారాస ప్రభుత్వం ఎక్కడికక్కడ వదిలేసిన సంసారాన్ని మేం చక్కదిద్దుతున్నాం.

### తెలంగాణకు కిషన్‌రెడ్డి ఏం చేశారు?

మోదీని మూడోసారి ప్రధానిని చేయాలని భాజపా వారు చెబుతున్నారు. మళ్లీ ప్రధానిని చేస్తే ఏం చేస్తారు? రైతులను కాల్చి చంపుతారా? కేంద్ర మంత్రిగా ఉండి తెలంగాణకు కిషన్‌రెడ్డి ఏం చేశారు? మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయన కనీసం ఒక్కసారి కూడా కలిసి మాతో ప్రజా సమస్యలపై మాట్లాడలేదు. దిల్లీకి వెళ్లి ప్రధానిని, కేంద్ర మంత్రులను సైతం మేం కలిసి తెలంగాణకు సాయం కోరాం. హైదరాబాద్‌లో వరదలు వచ్చినపుడు కిషన్‌రెడ్డి నిధులు తెచ్చారా? చేవెళ్లలో మంగళవారం 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రారంభిస్తున్నామని ఆహ్వానించినా ఎందుకు రావడం లేదు? భాజపా, భారాసలకు ఎన్నికల్లో లబ్ధి పొందాలనే దురాశ తప్ప మరో ఆలోచన లేదు’’ అని సీఎం అన్నారు.

## మేడిగడ్డ నుంచి నీరు ఎలా ఎత్తిపోయాలి?

‘మేడిగడ్డ కుంగిందని, అన్నారం పగిలిందని మేం చెపుతోంటే.. మేడిగడ్డ నుంచి అన్నారంలోకి నీళ్లు ఎత్తిపోయాలని హరీశ్‌రావు వితండ వాదం చేస్తూ.. ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నారు. అన్నారం కుంగిపోయిందని నీరు కిందకు వదిలాం. మేడిగడ్డ కుంగిపోవడంతో అందులోని నీరు సముద్రంలోకి వదిలేశారు. ఇప్పుడు దాని నుంచి అన్నారంలోకి ఎత్తిపోయాలని హరీశ్‌రావు అంటున్నారు. భారాస పాలనలో నీళ్ల ముసుగులో నిధుల దోపిడీ జరిగింది. ఇందులో నుంచి నీరు అందులో ఎత్తిపోసి, అందులో నుంచి ఇందులో ఎత్తిపోసి రూ.లక్ష కోట్లు దోచుకున్నారు. మేడిగడ్డ ఎలా కుంగిపోయిందో సమాధానం చెప్పరు. మేడిగడ్డను చూసొద్దామంటే రారు. కృష్ణా ప్రాజెక్టులను మేం కేంద్రానికి అప్పగించామని భారాస నేతలు అబద్ధాలు చెబుతున్నారు. ఏపీ సీఎం జగన్‌ను కేసీఆర్ ఇంటికి పిలిపించి పంచభక్ష్య పరమాన్నాలు పెట్టి.. కృష్ణా జలాలను దోచుకోండని అప్పగించారు’ అని సీఎం పేర్కొన్నారు.

## కార్మిక లోకానికి చరిత్రాత్మక రోజు: భట్టి

ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మాట్లాడుతూ సింగరేణిలో 43 వేల మంది ఉద్యోగులకు రూ.కోటి ప్రమాద బీమా పథకాన్ని ప్రారంభించిన ఈరోజు కార్మిక లోకానికి చరిత్రాత్మకమైన రోజని అన్నారు. దేశంలో కార్మికులకు రూ.కోటి ప్రమాద బీమా అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని పేర్కొన్నారు. లోకానికి వెలుగులు ఇస్తున్న సింగరేణి కార్మికులను కాపాడుకోవాలని ఈ పథకాన్ని తీసుకొచ్చామన్నారు. దీని వల్ల ఆ సంస్థపై ఒక్క రూపాయి కూడా అదనపు భారం పడదన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా సంస్థలో పనిచేస్తున్న పొరుగుసేవల, ఒప్పంద కార్మికులకు కూడా రూ.30 లక్షల ప్రమాద బీమా పథకం ప్రారంభించినట్లు చెప్పారు. సింగరేణి ఉద్యోగులకు రూ.కోటి ప్రమాద బీమా పథకం అమలుకు యూనియన్ బ్యాంకుతో చేసుకున్న ఒప్పందాన్ని సీఎం సమక్షంలో సింగరేణి సీఎండీ బలరాం, యూనియన్ బ్యాంక్ సీజీఎం భాస్కర్ రావు పరస్పరం మార్చుకున్నారు.


గ్రహం అనుగ్రహం 27–2–2024 మంగళవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం; ఉత్తరాయణం;
శిశిర రుతువు, మాఘమాసం, బహుళపక్షం

తదియ: రా. 11-22 తదుపరి చవితి; హస్త: తె. 5-20 తదుపరి చిత్త; వర్జ్యం: మ. 12-08 నుంచి 1-54 వరకు; అమృత ఘడియలు: రా. 10-43 నుంచి 12-29 వరకు; దుర్ముహూర్తం: ఉ. 8-43 నుంచి 9-29 వరకు; తిరిగి రా. 10-58 నుంచి 11-47 వరకు; రాహుకాలం: సా. 3-00 నుంచి 4-30 వరకు

సూర్యోదయం: ఉ. 6.24; సూర్యాస్తమయం: సా.6.01


# సింగరేణి ఉద్యోగులకు బీమా ప్రయోజనాలు ఇలా..

**• ప్రీమియం కట్టకుండా వేతన ఖాతాపైనే వర్తింపు**

ఈనాడు, హైదరాబాద్: ప్రతి సింగరేణి ఉద్యోగికి రూ.కోటి ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తున్నట్లు సంస్థ సీఎండీ బలరాం తెలిపారు. సంస్థ ఉద్యోగులు వేతనం నుంచి ఎలాంటి ప్రీమియం కట్టకుండా.. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో వేతన ఖాతా ద్వారానే ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు వివరించారు. ‘నెలకు జీతం ఎంత వస్తుందనే దాంతో సంబంధం లేకుండా ఉద్యోగులందరికీ నేరుగా రూ.కోటి ఉచిత ప్రమాద బీమా సదుపాయం ఉంటుంది. ప్రమాదంలో మరణం లేదా శాశ్వత పాక్షిక వైకల్యం, పూర్తి శాశ్వత వైకల్యం సంభవించిన పక్షంలో రూ.కోటి పరిహారం అందుతుంది. వేతన ఖాతా ఉన్న యూనియన్ బ్యాంక్ డెబిట్ కార్డును నెలలో ఒక్కసారైనా వాడటం ద్వారా మరో రూ.15 లక్షల బీమా ప్రయోజనం కల్పిస్తారు. అగ్ని ప్రమాదం జరిగి ప్లాస్టిక్ సర్జరీ వంటి చికిత్స అవసరమైన పక్షంలో రూ.2 లక్షల ఆర్థిక సాయం అందుతుంది. ప్రమాదంలో ఉద్యోగి చనిపోతే, ఆ సమయానికి బాధితునికి డిగ్రీ చదివే పిల్లలు ఉంటే మరో రూ.6 లక్షల ఆర్థిక సాయం చేస్తారు.

## ఎయిర్ అంబులెన్స్ సేవకు రూ.6 లక్షలు..

గాయపడిన ఉద్యోగులను వైద్యం కోసం అత్యవసరంగా ఆసుపత్రికి తరలించడానికి హెలికాప్టర్ వంటి ఎయిర్ అంబులెన్స్ సేవ అవసరమైన పక్షంలో మరో రూ.6 లక్షల ఆర్థిక సాయం అందుతుంది. ఏడాదిలో రూ.15 వేల వరకు ఇన్‌పేషెంట్ కవరేజ్ కల్పిస్తారు. ఉద్యోగి తీసుకునే గృహ, వాహన రుణాలు, విదేశీ విద్య కోసం ఉద్యోగి పిల్లలు తీసుకునే రుణాలపై ప్రత్యేక రాయితీలు కల్పిస్తారు. ఉద్యోగి రిటైరైన తర్వాత పింఛను ఖాతాను యూనియన్ బ్యాంకులోనే కొనసాగిస్తే 70 ఏళ్ల వయసు వచ్చే వరకు ఈ బీమా సదుపాయం కల్పిస్తారు’ అని బలరాం వివరించారు. ఇంతకాలం ఉద్యోగులకు రూ.40 లక్షల వరకే ప్రమాద బీమా సదుపాయం ఉండగా, ఇప్పుడు రూ.1.15 కోట్లకు పెంచినట్లు తెలిపారు.

# రాష్ట్రం నుంచి రాహుల్ పోటీ!

(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో రాహుల్‌గాంధీ పేరు తెరపైకి వచ్చింది. ప్రస్తుతం కేరళలోని వయనాడ్ ఎంపీగా ఉన్న రాహుల్‌ను.. ఈసారి తెలంగాణ నుంచి పోటీ చేయించే అంశంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తదితరులతో ముఖ్యమంత్రి చర్చించినట్లు తెలిసింది. దీనికి ఆయా నేతలతో పాటు రాహుల్ అంగీకరించినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. ఖమ్మం లేదా భువనగిరి నుంచి అగ్రనేత పోటీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీంతోపాటు ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమేఠీ నుంచి కూడా ఆయన పోటీ చేస్తారని రాష్ట్ర కాంగ్రెస్‌లోని ఉన్నత స్థాయి వర్గాలు తెలిపాయి. సోనియాగాంధీ ప్రాతినిధ్యం వహించిన రాయ్‌బరేలి నుంచి ప్రియాంకాగాంధీ పోటీ చేసే అవకాశం ఉందని పేర్కొన్నాయి.

### వయనాడ్ బరిలో డి.రాజా సతీమణి

దిల్లీ: రాహుల్‌గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న వయనాడ్‌లో సీపీఐ పోటీ చేస్తున్నట్లు తెలిసింది. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి డి.రాజా సతీమణి యానిరాజాను అక్కడి అభ్యర్థిగా ప్రకటించింది. ‘ఇండియా’ కూటమిలోని ఇతర పార్టీలతో కాంగ్రెస్ సీట్ల సర్దుబాటు చర్చలు జరుపుతోంది. ఇంతలోనే ఇక్కడ ఈ కూటమిలోని సీపీఐ.. తన అభ్యర్థిని ప్రకటించడం గమనార్హం. ఈ కూటమిలో భాగస్వామిగా ఉన్న కేరళలోని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ సైతం మెజార్టీ ముస్లిం ఓటర్లు ఉన్న వయనాడ్ నుంచి పోటీ చేయాలని భావిస్తోందట. ఈ నేపథ్యంలో రాహుల్‌గాంధీ వయనాడ్ నుంచి పోటీలో ఉండకపోవచ్చని జాతీయ మీడియా సోమవారం పేర్కొంది.

# 8 మంది ఏపీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు

ఈనాడు, అమరావతి: పార్టీ ఫిరాయించారన్న ఫిర్యాదుల నేపథ్యంలో ఏపీలో ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తూ ఆ రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం సోమవారం నిర్ణయం తీసుకున్నారు. శాసనసభలో ఈ ఎనిమిది స్థానాలూ ఖాళీ అయినట్లు అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఎన్నికల సంఘానికి సమాచారాన్ని పంపారు. మంగళవారం ఈ మేరకు గెజిట్ వెలువడనుంది. త్వరలో సాధారణ ఎన్నికలకు షెడ్యూల్ రాబోతున్న తరుణంలో వైకాపా రెబల్ ఎమ్మెల్యేలు ఆనం రాంనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖరరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఉండవల్లి శ్రీదేవి... తెదేపా అభ్యర్థులుగా గెలిచి వైకాపా పంచన చేరిన కరణం బలరాం, వల్లభనేని వంశీ, మద్దాలి గిరిధర్, వాసుపల్లి గణేష్‌లపై అనర్హత వేటు పడింది. రాష్ట్ర విభజన తర్వాత అసెంబ్లీలో ఇంత పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేలపై వేటు పడడం ఇదే ప్రథమం. వైకాపా రెబల్ ఎమ్మెల్యేలు నలుగురిపై శాసనసభలో ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. అలాగే తెదేపా తరఫున శాసనసభకు ఎన్నికై ఆ తర్వాత వైకాపా పంచన చేరిన నలుగురిపై అనర్హత వేటు వేయాలని తెదేపా విప్ డోలా బాలవీరాంజనేయస్వామి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్పీకర్ జనవరి 29న తొలిసారి ఎమ్మెల్యేలను వ్యక్తిగతంగా మాట్లాడేందుకు పిలిచారు. దీనిపై స్పీకర్ కార్యాలయానికి.. ఎమ్మెల్యేలకూ మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచాయి. తెదేపా రెబల్ ఎమ్మెల్యేల్లో వాసుపల్లి గణేష్ మాత్రమే జనవరి 29న జరిగిన విచారణలో స్పీకర్ ముందు హాజరయ్యారు. మిగిలిన ముగ్గురూ స్పీకర్‌ను కలవలేదు. న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరిపిన స్పీకర్ తమ్మినేని 8 మంది ఎమ్మెల్యేలపైనా అనర్హత వేటు వేస్తూ నిర్ణయం తీసుకున్నారు.


JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY KAKINADA
KAKINADA - 533 003, Andhra Pradesh, India
ENGINEERING DEPARTMENT
e-Procurement Tender Notice
e-Procurement Tender Notice No.11/JNTUK/ED/KKD/2023-24 Date: 26/02/2024

| S.No. | Name of the Work | Value in Rs. (Approx) |
|---|---|---|
| | JNTUK, KAKINADA CAMPUS | |
| 1 | Providing Centralized Air Conditioning system, Audio Video Systems, Seating arrangements, firefighting equipment, Lifts, External Lighting and other Electrical works for 1500 capacity Convocation Hall-Cum-Auditorium at JNTUK, Kakinada | 6.76 Cr |

The bidders can view /download from www.apeprocurement.gov.in market place. Further details contact at Office of Chief Engineer, JNTUK, Kakinada
Sd/- Chief Engineer, Ph No. 0884-2300864



కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయం, వరంగల్
టెండరు నోటీసు నెం.D/1865/2023 ఇ ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేదీ: 24.02.2024
పనుల పేరు: రూ.2.625 కోట్ల అంచనా వ్యయంతో 2 పనుల కొరకు టెండర్లు కోరబడుచున్నవి. ధరావతు: అంచనా వ్యయంలో 1% (టెండరు సమయంలో). బిడ్ దాఖలు ప్రారంభ తేది: 26.02.2024 మ.12.00 గం. బిడ్ దాఖలు ముగింపు తేది మరియు టెక్నికల్ బిడ్ తెరుచు తేది: 04.03.2024 మ.3.00 గం. ఫైనాన్షియల్ బిడ్ తెరుచు తేది: 04.03.2024 మ.3.00 గం. పూర్తి వివరాలను www.tender.eprocurement.gov.in సైట్ నందు చూడవచ్చును. సం/- వైస్ చైర్మన్,
DIPR RO. No. 10913-PP/CL/ADVT/1/2023-24, తేది: 26.02.2024 KUDA, వరంగల్



ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయము, TSMSIDC డివిజన్, వరంగల్
ఇం.నెం. 2-11-324/1, ప్రభుత్వ CD&TB హాస్పిటల్ ప్రక్కన, హన్మకొండ - 506009.
ఫోన్ నెం. 0870-2455769, ఇమెయిల్ ఐడి: eetsmsidcwgl@gmail.com
టెండరు నోటీసు నెం. 09/EE/TSMSIDC/WGL/2023-24, తేది: 26.02.2024
దిగువ పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి: "1) జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భూపాలపల్లి వద్ద సెంట్రల్ మెడిసిన్ స్టోర్ స్థాపన. ఉప-పని: సిసి రోడ్లు, పైప్ కల్వర్ట్, ఇంటర్‌లాకింగ్ టైల్స్ ఏర్పాటు చేయుట". ఇతర వివరాలను వెబ్‌సైట్ https://tender.telangana.gov.in లో చూడవచ్చును. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
DIPR RO.No.10928-PP/CL/ADVT/1/2023-24, తే. 26.02.2024. TSMSIDC డివిజన్, వరంగల్



అమీన్‌పూర్ పురపాలక సంఘం :: సంగారెడ్డి జిల్లా
'ఇ'- ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
టెండరు ప్రకటన నెం. Engg-MCA/E1/NIT/47/2023-24, తేది: 26.02.2024
సంక్షిప్త టెండరు ప్రకటన
పనుల సంఖ్య: 01, కాంట్రాక్ట్ అంచనా విలువ: రూ.2.00 కోట్లు, బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం: 28.02.2024 ఉ.10.30 గం.ల.కు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 07.03.2024 ఉ.10.30 గం.లు. ధర బిడ్ తెరుచు తేది: 07.03.2024 ఉ.11.00 గం.ల. సంబంధిత అధికారి చిరునామా: కమిషనర్, అమీన్‌పూర్ పురపాలక సంఘం. తదుపరి వివరాలను www.tender.telangana.gov.inలో చూడవచ్చును.
సం/- మున్సిపల్ కమిషనర్,
DIPR RO. No. 10915-PP/CL/ADVT/1/2023-24, తేది: 26.02.2024 అమీన్‌పూర్ పురపాలక సంఘం



సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, TSMSIDC సర్కిల్, కరీంనగర్,
ఫోన్ నెం. 0870-3577529, ఇ-మెయిల్ Id: setsmsidcknr1@gmail.com
సంక్షిప్త టెండరు ప్రకటన నెం.17/SE/TSMSIDC Circle/KNR/2023-24 తేది: 26.02.2024.
దిగువతెలిపిన పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి: 1) "ఖమ్మం జిల్లా లోని వేంసూర్ (మం), కెజి మల్లెల (గ్రా) వద్ద ఆరోగ్య ఉప కేంద్ర నిర్మాణం (ఎస్‌టిలకు రిజర్వు చేయబడినది), 2) ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి (మం), ప్రస్తుతం ఉన్న PHC గంగారంకు బోర్‌వెల్ & మైనర్ మరమ్మతులు కలుపుకొని PHC గంగారంకు వెయిటింగ్ హాల్ నిర్మాణం (ఎస్‌సిలకు రిజర్వు చేయబడినది), 3) ఖమ్మం జిల్లా లోని పెనుబల్లి (మం), కర్రైగూడెం వద్ద ఆరోగ్య ఉప కేంద్ర నిర్మాణం, 4) ఖమ్మం జిల్లా లోని సత్తుపల్లి (మం), రేజర్ల (V&GP) వద్ద ఆరోగ్య ఉప కేంద్ర నిర్మాణం, 5) జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద MRI మెషిన్ స్థాపన కొరకు రినోవేషన్ (సివిల్ పనులు) మరియు MRI మెషిన్ స్థాపన కొరకు అనుబంధ పనులు మరియు 6) జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని భూపాలపల్లి వద్ద సెంట్రల్ మెడిసిన్ స్టోర్ స్థాపన. ఉప-పని: 63KVA DG సెట్ నిమిత్తం ఏర్పాటు". ఇతర వివరాలను వెబ్‌సైట్: www.tender.telangana.gov.in నందు చూడవచ్చును. సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్,
DIPR RO.No. 10907-PP/CL/ADVT/1/2023-24, తే. 26.02.2024. TSMSIDC సర్కిల్, కరీంనగర్.




A for Appointments
ప్రత్యేక ధరకే 'ఈనాడు'లో ఉద్యోగ ప్రకటనలు
ఈనాడు
అలుగునూర్, కరీంనగర్
Cell: 7993939324


(c) eenadu